# నవభూమి హైదరాబాద్

12 నవంబర్,2024 మంగళవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in




ప్రజలను కార్యాలయాల

# చుట్టూ తిప్పొద్దు

- సమస్యలను వేగంగా పరిష్కరించాలన్న మేయర్
- ప్రజలు సంయమనంతో అధికారులను సంప్రదించాలి
- ప్రజావాణిలో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి
- ఫోన్ ఇన్ ద్వారా నగర వాసులతో మాట్లాడిన మేయర్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ప్రజావాణికి వస్తోన్న విన్నపాలను నిర్లక్ష్యం చేయొద్దని, వేగంగా చర్యలు తీసుకోవాలని మేయర్ విజయలక్ష్మి ఆదేశించారు.
జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో ఆమె పాల్గొన్నారు. "అర్జీలను పరిశీలించండి. క్లిష్టమైన సమస్యలుంటే మాతో చర్చించండి. ప్రజలను రోజుల తరబడి తిప్పొద్దు. ప్రజలు కూడా సంయమనంతో అధికారులను సంప్రదించాలి."అని తెలిపారు. ఫోన్ ఇన్ ద్వారా పలువురు నగరవాసులతో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఉపమేయర్ శ్రీలతారెడ్డి, అదనపు కమిషనర్లు శివకుమార్‌నాయుడు, నళిని పద్మావతి, యాదగిరిరావు, వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక, పంకజ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, సుభద్ర దేవి, సీసీపీ శ్రీనివాస్, సీఈ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాన్ని తొలగిస్తే

# ఆందోళన ఉధృతం

- ప్రైవేట్ హాస్పిటల్ రోడ్డు కోసం శివాలయాన్ని కూల్చివేస్తారా..
- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆగ్రహం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 11:** ప్రైవేట ఆసుపత్రి రోడ్డు కోసం శివాలయాన్ని కూల్చివేయాలని చూస్తే భక్తులు తిరగబడతారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ హెచ్చరించారు. కాలనీవాసుల కోరిక మేరకు కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ కాలనీ (వడ్డెర బస్తీ)లో గల గుడిని సోమవారం ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ గత 40 ఏళ్లకు పైగా ఉన్న ఆలయంలో ఇటీవల శివాలయం నిర్మాణం చేపట్టారని తెలిపారు. దేవాలయం పక్కన నిర్మిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి రోడ్డు కోసం ఆలయాన్ని తొలగించాలని కాలనీవాసులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. హాస్పిటల్ రోడ్డు కోసం పోలీసుల ద్వారా కాలనీవాసులపై ఒత్తిడి చేయిస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాలు మానుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దేవాలయం జోలికి వస్తే రాష్ట్ర స్థాయిలో భక్తులు, అన్ని వర్గాలతో కలిసి ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు. అన్నివేళలా కాలనీవాసులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శివాలయాన్ని తొలగించాలని ఒత్తిడి చేస్తే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా రవికుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఆలయాన్ని సందర్శించినవారిలో ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, మన్యం కొండా సాగర్, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

మేడ్చల్ జోన్ డీసీపీకి ఫిర్యాదు చేసిన

# టీయూడబ్ల్యూజే నాయకులు

- మల్లారెడ్డి వార్తలు బైకాట్
- ఉద్యమం ఉధృతం చేస్తాం
- టీయూడబ్ల్యూజే (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు
- మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డిని కలిసి హాస్పిటల్ యాజమాన్యంపై ఫిర్యాదు







**కుత్బుల్లాపూర్ నవంబర్ 11:(నవభూమి ప్రతినిధి)** జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు. గత శనివారం మల్లారెడ్డి ఆసుపత్రిలో మృతుల బంధువులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు. ఈ మేరకు సోమవారం పెట్ బషీరాబాద్ లోని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డిని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ వైద్యులు ఉండాల్సిన అస్పత్రి లో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి రోగులను, బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తన పలుకుబడిన ఉపయోగించి విద్య, వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు. తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు. మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ, విద్య, ఆస్పత్రి లకు సంబంధించిన వార్తలను బైకట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివాజీ, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, నాయకులు రాజేందర్, రాజు, ప్రవీణ్, సంతోష్, మాధవ రెడ్డి, బాధిత జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై దాడి.. హేయమైన చర్య

**తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం,ఉద్యోగ సంఘాల ఖండన**

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు విషయమై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో పాటు రెవెన్యూ అధికారులపై దాడిని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడి హేయమైన చర్య అని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారులపై రైతుల ముసుగులో అసాంఘిక శక్తులు దాడికి పాల్పడ్డాయని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు కె. చంద్రమోహన్, ప్రధానకార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఇదే విషయమై తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి సచివాలయం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. దాడికి ఉసిగొల్పిన, పాల్పడిన వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వికారాబాద్ మున్సిపాలిటీలోని బిటిఎస్ కాలనీలో కులగణన సర్వేను పరిశీలించిన తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి:** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ ఎన్యూ మాటర్‌ను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్న మహేందర్ రెడ్డి. ఇంటి యజమానికి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ఆరా తీసిన మహేందర్ రెడ్డి. 200 యూనిట్ల ఉచిత కరెంట్,వంటగ్యాస్, ఉచిత బస్సు సదుపాయాలు తదితర ప్రభుత్వం అమలు పరుస్తున్న గ్యారెంటీ ల గురించి ఆరా తీసిన మహేందర్ రెడ్డి. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించిన మహేందర్ రెడ్డి. కులగణన సమసమాజ స్థాపనకు, సామాజిక న్యాయానికి ఎంతో ద్రోహం చేస్తుంది : పట్నం మహేందర్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కుల సర్వే నిర్వహణ

### ఎల్బీనగర్ జోన్‌కు నోడల్ అధికారిగా శ్రీమతి సిహెచ్ ప్రియాంక



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసేందుకు శ్రీమతి. సిహెచ్ ప్రియాంక, ఐఏఎస్, డిప్యూటీ సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఎల్బీనగర్ జోన్ కు నోడల్ అధికారిగా ఆకస్మిక తనిఖీలు ఇందులో భాగంగా ఈరోజు శ్రీమతి. సిహెచ్ ప్రియాంక, ఐఏఎస్, డిప్యూటీ సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ / నోడల్ అధికారి హయత్ నగర్ సర్కిల్ పరిధిలోనీ శారద నగర్‌లో సర్వే ప్రక్రియను పరిశీలించడం జరిగింది జరుగుతున్న సర్వే తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, హేమంత్ కేశవ్ పాటిల్, ఐఏఎస్, హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ తిప్పర్తి యాదయ్య, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి బలరాం ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు

**చర్ల నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ సరిహద్దు చతిస్గడ్ రాష్ట్రంలో ఒడిస్సా, మల్కన్‌గిరి జిల్లాలో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న బద్రతా బలగాలు చిట్టగాంగ్ స్వావిమాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్లిపాడు ఆటవి ప్రాంతంలో లభ్యమైన మావోల డంప్ డంప్ లో లభ్యమైన 56 గిలెటిన్ రాడ్లు,13 ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, కోడెక్స్ వైర్ల కట్ట, విద్యుత్ వైర్ల కట్ట, బ్యాటరీ,ఒక సిడి, స్టాంప్ ప్యాడ్లు మరియు మావో ప్రచార సామగ్రి.మావోయిస్టుల ఎరివేతే లక్షంగా ఉమ్మడి ఆపరేషన్ చెపట్టిన బి ఎస్ ఎఫ్, సి ఆర్ పి ఎఫ్ బలగాలు, మావోయిస్టుల రహస్య స్థావరంపై దాడి, ఛత్తీస్‌గఢ్ నుంచి పారిపోయిన ఉగ్రవాదులు

## అభయ హస్తం,కామారెడ్డి డిక్లరేషన్లలో

# ముదిరాజులకు ఇచ్చిన మాటను నిలుపుకోండి

- ముఖ్యమంత్రికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ విజ్ఞప్తి



**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నవంబర్ 21న జరపనున్నట్టు సోమాజిగూడ,ప్రెస్ క్లబ్లో వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం తెలియజేశారు. ఈ మేరకు మహాసభ సభ్యులతో కలిసి వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి మేలు జరగాలన్న ఉద్దేశంతో, ముదిరాజుల సంక్షేమాన్ని కోరుతూ ఆనాడు బండా ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించి 10 సంవత్సరాల సమయం గడుస్తున్నందున దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన అభయహస్తం, కామారెడ్డి డిక్లరేషన్లలో ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చుతామన్న మాటను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణనలో తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సంపూర్ణ సహకారం అందించి స్పష్టంగా ముదిరాజులం అని సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా ముదిరాజ్ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, యువత అధ్యక్షులు పండుగ బాలు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనకయ్య పాల్గొన్నారు

## కుల గణనలో వీరశైవ లింగాయత్

# లింగ బలిజ అని నమోదు చేయించుకోండి

- తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 40 లక్షల జనాభా కలిగిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సామాజిక వర్గం కుల నమోదులో చేసిన అనేక పొరపాట్ల వల్ల జనాభా ఎక్కువగా ఉన్నా పూర్తి శాతం నమోదు కాకపోవడంతో సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వీర శైవ



లింగాయత్ ఫెడరేషన్ అధ్యక్షులు బెడకన హనుమంతు విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాడపు వీర మల్లేష్, ముఖ్య కార్యదర్శి మల్కాపురం శివకుమార్,ఉపాధ్యక్షులు గౌరీ శంకర్,రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆలూరేష్ ఈశ్వర ప్రసాద్, కోట గుండప్ప,పాసారం శ్రీనివాస్, రాజకుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా కళ్ళు తెరచి కచ్చితంగా తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు కోడ్ 115 అని సూచిస్తూ వీరశైవ లింగాయత్ లింగ బలిజ అని నమోదు చేయించుకోవాల్సిందిగా తెలంగాణ రాష్ట్రంలో గల అందరూ వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు విజ్ఞప్తి చేశారు.

## జేఎన్టీయూహెచ్‌లో జూడో

# సౌత్ వెస్ట్ జోన్ మహిళ పురుష జట్ల సభ్యుల ఎంపిక

- ఎల్ఎన్ సిటీ వర్సిటీ భోపాల్, మధ్యప్రదేశ్‌లో జరగనున్న సౌత్ వెస్ట్ టోర్నమెంట్లు



**కూకట్‌పల్లి, నవంబర్ 11, నవభూమి ప్రతినిధి:** జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ లో సోమవారం జూడో సౌత్ వెస్ట్ జోన్ పురుషుల, మహిళ జట్ల సభ్యుల ఎంపికను నిర్వహించారు. యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూడో హాల్లో ఏర్పాటు చేశారు. సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో ఈ జట్లను ఎంపికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ కైలాష్ యాదవ్, తెలంగాణ హ్యాండ్ బాల్ సెక్రటరీ శ్యామల పవన్ కుమార్, జెఎన్టిహెచ్ సుల్తాన్పూర్ ప్రిన్సిపల్ నరసింహ నాయక్ లు హాజరయ్యారు. ఈనెల నవంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని..ఎల్ ఎన్ సిటీ యూనివర్సిటీ భోపాల్ మధ్యప్రదేశ్ లో సౌత్ వెస్ట్ టోర్నమెంట్లో జేఎన్టీయూహెచ్ జూడో జట్లు పాల్గొంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మైసూర్ మత్స్య శాఖ కార్యాలయంలో కర్ణాటక రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.గణేశును కలిసిన తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్



**ఖైరతాబాద్, నవంబర్ 11 (నవభూమి ప్రతినిధి),** మైసూర్ సీటీ మత్స్య శాఖ కార్యాలయం లో కర్ణాటక రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ %=%. గణేశా మరియు వారి సిబ్బంది తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి. మత్స్య సంస్థ యొక్క నిర్మాణం, పూర్తి వివరాలు తెలియజేసిన మత్స్య శాఖ అధికారులు

## డివిజన్ సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

### హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి అధికారుల దృష్టికి, వివేకానంద నగర్ డివిజన్ సమస్యలు





**కూకట్‌పల్లి, నవంబర్ 11, నవభూమి ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ వివేకానంద నగర్ కాలనీ డివిజన్లో నెలకొన్న సమస్యలపై సోమవారం స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు అధికారులను కలిశారు. డివిజన్ లో ఉన్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి జనరల్ మేనేజర్ ప్రభాకర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు మాట్లాడుతూ.. డివిజన్ లోగల గల ఈనాడు కాలనీ, విశాల్ టవర్స్ నుండి కూకట్పల్లి స్మశాన వాటిక మెడికల్ సొసైటీ వరకు అదేవిధంగా వివేకానంద నగర్ కాలనీ రిక్షా పుల్లర్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తి లలో సివరేజీ లైన్స్ సమస్యలు తలఎత్తాయన్నారు.

పలు అపార్ట్మెంట్లలో తరచూ మురుగు నీరు రోడ్డు మీద ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి మురుగునీరు రోడ్డు మీద పొంగి ప్రవహించకుండా చేయాలని వారు అధికారులను కోరారు.

# కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** పది నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని ఒకాయన మాట్లాడుతుండు.. మీ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు.. తప్ప తెలంగాణ ప్రజలు కోల్పోయిందేం లేదు.. ఈ పది నెలల్లో నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు, రైతులు రైతు రుణమాఫీతో రుణ విముక్తులయ్యారు. 1కోటి 5లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో లబ్ది పొందారు. నష్టాల్లో కూరుకున్న ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. 49 లక్షల 90వేల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగించుకుంటున్నారు. రూ.500లకే మా ఆడబిడ్డలు వంటగ్యాస్ సిలిండర్ అందుకోగలుగుతున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోగలుగుతున్నారు. 21వేల మంది టీచర్లు పదోన్నతులు పొందగలిగారు.. 35వేల మంది టీచర్ల బదిలీలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది కేసీఆర్ వాస్తు కోసం సచివాలయం, ప్రగతి భవన్ కట్టుకుండు కానీ.. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించలేదు. మా ప్రభుత్వం రాగానే 100 నియోజవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.. విద్యనే తెలంగాణ సమాజాన్ని నిర్మిస్తుందని నిరూపిస్తున్నాం.. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 గ్రూప్ ఉద్యోగాలకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించాం. త్వరలో వారికి నియామకపత్రాలు అందించి.. వారిని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేస్తాం.. పది నెలల్లో రైతులు, నిరుద్యోగులను ఆదుకున్నాం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం.. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇవన్నీ చేసాం.. మీరు లేకపోయినా ఏం బాధలేదు.. మీతో ప్రజలకేం పని లేదు.. తెలంగాణ సమాజం నిన్ను మరిచిపోయింది. ఇప్పటికైనా మీలో మార్పు రావాలి.. ప్రభుత్వం చేసే మంచి పనులకు మద్దతు ఇవ్వండి.. లోపాలు ఉంటే సలహాలు ఇవ్వండి..బడి దొంగలను చూసాం కానీ.. ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాకుండా ఉన్న విచిత్ర పరిస్థితి తెలంగాణలో చూస్తున్నాం..











### 14న ఎల్‌బీ స్టేడియంలో

# ప్రజా విజయోత్సవాల ప్రారంభోత్సవం

■ 14 వేల మంది పాఠశాల విద్యార్థులచే సమావేశం






**హైదరాబాద్, నవంబర్ 11, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల ఈ నెల 14 వ తేదీన ఎల్.బీ స్టేడియంలో దాదాపు 14 వేల మంది పాఠశాల విద్యార్థులతో విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ఈ సంవత్సర కాలంలో విద్యార్థుల కోసం చేసిన గణనీయమైన మార్పులు, డైట్ చార్జీల పెంపు, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటి గ్రేటడ్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలకు ఉచిత కరెంట్, తదితర ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఎల్.బీ స్టేడియం లో 14 వ తేదీన నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లపై నేడు సాయంత్రం సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, బుర్రా వెంకటేశం, కార్యదర్శి శరత్ తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈనెల 14 తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు.

ఈ ఉత్సవాలలో మొదటి రోజైన 14 న ప్రభుత్వ, గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థుల సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఈ సంవత్సర కాలంలో విద్యా శాఖలో వచ్చిన గణనీయ మార్పులు, అభివృద్ధిపై ఏ.వీ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. శాఖ పై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతీ జిల్లా నుండి విద్యార్థులు హాజరవుతారని అన్నారు. ఎల్.బీ స్టేడియంలో మధ్యాహ్నం నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎండా, వానలకు విద్యార్థులు ఇబ్బంది పడకుండ షామియానాలు, నిరంతర విధ్యుత్ సరఫరా, హాజరయ్యే విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదిక నిర్మాణం తదితర ఏర్పాట్లను చేపట్టాలని పేర్కొన్నారు.

## కాంట్రాక్టర్లు కూడా నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి

### ప్రజల సొమ్ము వృధాగా పోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మౌలాలి నవభూమి నవంబర్11: ప్రతినిధి-** మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాళ్ నగర్లో 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సి.సి రోడ్డు పనులకు మరియు మహాత్మా గాంధీ నగర్ స్మశాన వాటికలో 17 లక్షలతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేయడం కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని,అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేస్తే ప్రజలు ఇబ్బంది పడుతారని, ప్రజలను ఇబ్బంది పెట్టిన వారెవరూ కూడా నాయకుడని అనిపించుకోరని అన్నారు, అదే విధంగా కాంట్రాక్టర్లు కూడా నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ప్రజల సొమ్ము వృధాగా పోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, అమీముద్దీన్, వెంకన్న, రాము యాదవ్, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాదిక్,వంశీ ముదిరాజ్, సందీప్ పల్లపు, ఆది నారాయణ, జోగు శ్రీనివాస్, మౌలాలి నవాబ్, తదితరలు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్





**కుత్బుల్లాపూర్-నవభూమి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో జెకే శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సదర్ ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

## అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం







**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** పదేళ్ల బీఆరెస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో చిక్కుముడి విప్పుడుతూ.. పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. మేం బాధ్యతలు తీసుకున్న ఎల్బీ స్టేడియంలోనే నియామక పత్రాలు అందించి నిరుద్యోగుల తల్లిదండ్రులకళ్లల్లో ఆనందం చూసాం. అది నాకు అత్యంత సంతృప్తి కలిగించిన సందర్భం. ఇక్కడ ఎంపికైన %ూవీఎ×% లకు ఈ వేదిక గా సూచన చేస్తున్నా.. మీ గ్రామంలో విద్యార్థులు, నిరుద్యోగులతో మాట్లాడండి.. పోటీపరీక్షలకు సిద్ధమయ్యేలా స్ఫూర్తి నింపండి. చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం అని వారికి విశ్వాసం కల్పించండి. ప్రభుత్వంపై నమ్మకం కలిగించండి. దీపావళి పండుగ రోజున డ్రగ్స్ తీసుకుని గృహప్రవేశం అని కొందరు బుకాయించే ప్రయత్నం చేశారు. లీడర్ అంటే లీడ్ చేసేవాడు.. అందరికీ రోల్ మోడల్ గా నిలిచేలా ఉండాలి.. కానీ పండగ వస్తే డ్రగ్స్, సారా బుడ్లతో దావత్ చేసుకునే వారు కాదు.. అలాంటి వారిని సామజిక బహిష్కరణ చేయాలని యువతను కోరుతున్నా.. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారిని రోల్ మోడల్ గా తీసుకోవాలో.. డ్రగ్స్, సారా బుడ్లతో దావత్ చేసుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలో యువత ఆలోచోంచాలి. సరిహద్దుల్లో గంజాయి, డ్రగ్స్ రాష్ట్రంలోకి రాకుండా ఉక్కు పాదం మోపాలి. ఇది ఉద్యోగం కాదు.. ఇది భావోద్వేగం.. కాలుష్యం నుంచి హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాలంటే రవాణా శాఖ సంపూర్ణ సహకారం ఉండాలి.. త్వరలోనే ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఒక పాలసీ తీసుకొస్తాం.

## భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందజేత

### ■ బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ చొరవతో నష్టపరిహారం









**కుత్బుల్లాపూర్ నవంబర్ 11: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం లోని శ్రీనివాస్ నగర్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా దుర్గాప్రసాద్ అనే కార్మికుడు గోవా కట్టెలు కడుతుండగా అకస్మాత్తుగా పైనుంచి కిందకి పడిపోయాడు నడుముకి బలమైన గాయాలు కావడంతో అక్కడ ఉన్న కాంటాక్ట్ వెంకటేష్ నిర్లక్ష్యం వల్లే ఏలాంటి సేఫ్టీ లేకుండా భవన నిర్మాణ పనులు చేయించడం వల్ల ఇలాంటి కార్మికులకు గాయాలు ప్రాణాలు పోతున్న పట్టించుకోని భవన నిర్మాణ దారులు... భవన నిర్మాణ కార్మికుడు దుర్గ ప్రసాద్‌కు నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు ఆందోళన చెందడం జరిగింది... భవన నిర్మాణ పనులు చేస్తున్న దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కార్మకుడికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ కాంటాక్ట్ వెంకటేష్‌తో మాట్లాడి, దుర్గ ప్రసాద్ భవన నిర్మాణ కార్మికునికి రావాల్సిన నష్టపరిహారం, హాస్పిటల్ ఖర్చులు ఇవ్వాలని, మొత్తం హాస్పిటల్ ఖర్చులు 30,000, నష్టపరిహారం 70,000, మొత్తం ఒక లక్ష రూపాయలు, వాళ్ల కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది.. దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో వచ్చి ఒక దేవుడులా మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు

## విద్య,వైద్యంపై పాలకుల నిర్లక్ష్యం

**కారేపల్లి,నవభూమి,నవంబర్11:** కారేపల్లి మండలంలో విద్యా,వైద్యం అందించటంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు ఆరోపించారు. సోమవారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో జరిగిన సమావేశం మహాసభలో చర్చించిన అంశాలు, తీర్మాణాలను వివరించారు. గిరిజనులు అధికంగా నివసిస్తున్న సింగరేణి మండలంలో అరకొర వసతులతో ఉన్న మండలం కేంద్రంలోని కారేపల్లి పీహెచ్‌సీ దిక్కుమారిందన్నారు. మండల కేంద్రానికి 35 కిలోమీటర్లు దూరంలోని రేలకాయలపల్లి, చీమలపాడు ప్రాంతాల ప్రజలకు వైద్య అందక ప్రాణాలు పోతున్నాయన్నారు. పెద్ద మండలంలోని కారేపల్లి పీహెచ్‌సీ కనీసం 108 వాహనం దిక్కు లేకుండా పోయిందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందటం లేదన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక జిల్లా కేంద్రం ఖమ్మంకు వెళ్తున్నారన్నారు. ఆర్థిక స్తోమత లేక చదువు మానివేయటం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామని వచ్చినా ప్రతి పాలకులు ఊరిస్తున్నారని, సాగు నీరు మాత్రం అందటం లేదన్నారు.

## కొలను హన్మంత్ రెడ్డిని కలిసిన క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ నాయకులు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 11:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఎక్జ్క్యూటివ్ నెంబర్‌గా ఉన్నటువంటి రవికుమార్‌ని డిసెంబర్ నెలలో నిర్వహించే క్రిస్మస్ సెలబ్రేషన్స్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ భూపతి, కాంగ్రెస్ పార్టీ ఎన్‌ఎంసి మైనార్టీ అధ్యక్షులు అంజద్, సాలెం రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.ర

## విద్యార్థులు మొబైల్, టీవీ, స్క్రీన్ అడిక్షన్ నుంచి యోగా ద్వారా బయటపడవచ్చును: ఇస్మాయిల్ యోగా గురు

**హైదరాబాద్, నవంబర్ 11, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ యోగా గురువు ఇస్మాయిల్ గురూజీ శ్రీ గురు నిలయం ఆధ్వర్యంలో ఆన్లైన్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో రోజురోజుకు పెరుగుతున్నటువంటి స్క్రీన్ అడిక్షన్స్ మొబైల్, టీవీ, కంప్యూటర్, ట్యాబ్, వీడియో గేమ్స్ వంటి మాధ్యమాలలో రోజురోజుకు విద్యార్థులు మానసిక బలహీనతకు లోనై వాటి నుంచి బయట పడలేని పరిస్థితిలో నెలకొంటున్నాయి. అటువంటి తరుణంలో భారతీయ ఋషులు అందించిన యోగ విద్య ద్వారా అన్ని రకాల అడిక్షన్స్ నుంచి బయటపడడానికి మనసును బలంగా దృఢంగా ఉంచుకోవడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని ప్రముఖ యోగా గురువు స్వధర్మయోగి శ్రీ ఇస్మాయిల్ గురూజీ హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో తెలియజేశారు. తెలంగాణ ఆంధ్ర పదేశ్ తదితర ప్రదేశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఆన్లైన్ ద్వారా శిక్షణ అందజేస్తామని పేర్కొన్నారు. బుద్ధ మెడిటేషన్ బుద్ధ హీలింగ్ టెక్నిక్ మరియు యోగ సాధన తో కలిపి వేసవి సెలవులలో ఎంతో మంది విద్యార్థులను వాటి సమస్య నుంచి బయటపడవేసామని తెలిపారు. విద్యార్థుల మనోవికాసానికి జీవన విద్యను తోడు చేసి శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈ శిక్షణలో మీ విద్యార్థులను జాయిన్ చేయడానికి 8121410911 నెంబర్కు వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపించి మీ చిన్నారుల వివరాలు తెలియజేయాలన్నారు.






## కక్షపూరితంగానే తమపై దాడులు చేస్తున్నారు

- మోహన్ నాయక్
- మేము ఎవరి భూమి ఆక్రమించలేదు మా భూమిలోనే మేము వ్యవసాయం చేసుకుంటున్నాం.. మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్





**శంషాబాద్–నవభూమి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ పరిధిలోని మదనపల్లి తండాలో ఉన్న 50 సర్వే నెంబర్లు గత కొన్ని రోజులుగా ఇరు కుటుంబాల మధ్య గొడవలు నెలకొన్నాయి తమ భూమి అంటే తమ భూమి అంటూ ఇరువార్గాలు కోర్టును ఆశ్రయించారు. అయితే సోమవారం నాడు నిర్వహించిన పత్రిక సమావేశంలో మోహన్ నాయక్ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.... మేము ఎవరి భూమి ఆక్రమించలేదని కావాలనే రాజకీయ కక్షతో తమ భూమి లోకి ప్రవేశించి వారి పేర్లు రాసుకున్నారని వారు ఇదివరకే ఓ కంపినీ కి భూములు అమ్ముకున్నారని ఇప్పుడు మేము వ్యవసాయం చేసుకుంటున్న భూమిని తమ భూమి అంటూ అక్రమంగా ప్రవేశించి మాపై దాడికి ప్రయత్నిస్తున్నారని రవీందర్ నాయక్ తెలిపారు మాకు ప్రాణహాని ఉంది మమ్మల్ని రక్షించండి అంటూ కోర్టును ఆశ్రయించగా కోర్టు అక్టోబర్ ఒకటవ తారీఖున మాకు రక్షణగా పోలీసులను పంపగా పోలీసులు అని చూడకుండా వారి పైన కూడా దాడులకు పాల్పడుతున్నారని తాము 10.02 ఎకరాల భూమి కొనుగోలు చేశామని అందుకు పి వన్ రోడ్లో రెండు ఎకరాలకు కోల్పోగా మిగిలిన 8.20 ఎకరల గుంటలు మాత్రమే మిగిలి ఉందని అందులోనే మేము వ్యవసాయం చేసుకుంటున్నామని రవీందర్ నాయక్ తెలిపారు. అయితే మేకల బండ తండాకు చెందిన రైతులు ఈ భూమి మాధని మమ్మల్ని భయపెట్టి బెదిరించడంతో మేము పోలీసులకు ఆశ్రయించామని పోలీసులు మాకు రక్షణ కోసం వస్తే వారిపై కుడ దాడికి ప్రయత్నిస్తున్నారని మోహన్ నాయక్ తెలిపారు. సర్వేనెంబర్ 50/2 50/3 50/4 15/ 15 నెంబర్లలో వారికి ఉన్న 25 ఎకరాల భూమిని గతంలో ఓ ఇబ్కల్ సింగ్ అనే వ్యక్తికి అమ్ముకున్నారని తెలిపారు. ఇప్పుడు మేము కొన్న భూమిని తమదని మమ్మల్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మా పొలంలోకి వచ్చి మమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నారని మోహన్ నాయక్ తెలిపారు. అంతేకాకుండా మేము కొన్న భూమికి గేటు ఏర్పాటు చేసుకోగా వాటిపైన వారు వారి పేరు రాసుకున్నారని వారి నుండి మాకు మా కుటుంబానికి ప్రాణహాని ఉందని అన్నారు ఇది కేవలం రాజకీయ కక్షతోనే తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇదంతా చేస్తున్నారని ఆయన అన్నారు.

## వర్తకుల సహకారంతో పండ్ల మార్కెట్‌ని అభివృద్ధి చేస్తాం

- గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి
- బాటసింగారం మార్కెట్‌లో క్రయ విక్రయాల పరిశీలన





**ఇబ్రహీంపట్నం, నవంబర్ 11 (నవభూమి ప్రతినిధి):** వర్తకుల సహకారంతో పండ్ల మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తామని గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడించారు. సోమవారం మార్కెట్ పాలకవర్గం, అధికారులతో కలిసి ఆయన బాటసింగారం పండ్ల మార్కెట్ లో క్రయ విక్రయాలను పరిశీలించారు. మార్కెట్ లో వర్తకుల అమ్మకాలను తనిఖీ చేసి కొనుగోలుదారులకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వకాల వలన వ్యాపారం సరిగ్గా లేక వర్తకులు చాలా నష్టపోయి రోడ్డున పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతుల శేయస్సుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని, కొహెడ లో నూతన మార్కెట్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. నూతన పాలకవర్గం సహకారంతో రైతులకు న్యాయం చేస్తామని, వచ్చే మామిడి సీజన్ లో రైతులకు ఇబ్బంది లేకుండా చూసేందుకు పై స్థాయి అధికారులతో మాట్లాడి ఒక ప్రణాళిక తో ముందుకు వెళ్తామని అన్నారు. ఎక్కువ కమిషన్ తీసుకునే వర్తకులపై చర్యలు తప్పవని, రైతు శ్రేయాస్సే తనకు ముఖ్యమని అన్నారు. అధికారులు, వర్తకులు, కొనుగోలుదారులు, రైతులు, పాలకవర్గంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సీహెచ్ బాస్కర చార్, డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం: టీఎన్జీవో కేంద్ర సంఘం



**ఖైరతాబాద్ నవంబర్11 (నవభూమి ప్రతినిధి),** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి శ్రీ వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని దీనికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రేపు 12 .11. 2024 నాడు జిల్లా ఉద్యోగులందరూ తెలంగాణ ఎన్జీవోల సంఘం నాయకత్వంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యి నిరసన ప చేపడతారని, దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ శ్రీ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండదని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఉన్నదని అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని దని తెలంగాణ ఎన్జీవో ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ , ఏస్.ఏమ్. హుస్సేన్ ముజీబ్ ప్రధాన కార్యదర్శి, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఏమ్. సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ వికారాబాద్ జిల్లా టిఎన్జీవోల అధ్యక్షుడు శివకుమార్ కార్యదర్శి అబ్దుల్ భాషా తదితర టీఎన్జీవో నాయకులు పత్రిక ముఖంగా దాడి పట్ల నిరసన పత్రిక ప్రకటనను విడుదల జేశారు.మారం జగదీశ్వర్ అధ్యక్షులుఎస్. ఎం. హుస్సేని ముజీబ్ ప్రధాన కార్యదర్శిటీఎన్జీవో కేంద్ర సంఘం ఒక ప్రకటన విడుదల చేశారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో బాలుడి కుటుంబానికి చెక్కు అందజేత



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** గత వారం రోజుల క్రితం హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల గేటు మీద పడి అజయ్ అనే బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే.దానిలో భాగంగా బాలుడి తండ్రితండ్రులు హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ బాధిత కుటుంబసభ్యులతో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలవడం జరిగింది.ప్రభుత్వం తరపున ఎక్సగ్రేషియా ఇప్పించాలని కోరడం జరిగింది.వెంటనే సుధీర్ రెడ్డి ఏం.ఈ.ఓ. డి.ఈ.ఓ.లకు ఫోన్లో మాట్లాడి సత్వరమే బాధిత కుటుంబసభ్యులకు చెక్కు మంజూరు చేయాలని కోరారు.దానిలో భాగంగా ఈ రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి బాధిత తల్లి సరోజకి 5,00,000(అయిదు లక్షల రూపాయల) చెక్కు ఇవ్వడం జరిగింది.దానికి గాను బాధిత కుటుంబసభ్యులు సుధీర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ నవాజీవన్ రెడ్డి, బండారి భాస్కర్, చెన్నగొని రవి,మధు ముదిరాజ్ కాలనీవాసులు పాల్గొన్నారు

# జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచండి

**జూలూరుపాడు,నవంబర్ 11(నవభూమి ప్రతినిధి)** స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించి సుమారు రెండు దశాబ్దాలు కావస్తున్నది.మండల జనాభా రమారమి 50 వేల పై చిలుకు. అధికంగా గిరిజనులు నివసిస్తున్నారు. మెరుగైన వైద్యసేవల కోసం అన్ని విభాగాల డాక్టర్లు అందుబాటులో వుండాలని అందుకొరకు ఆస్పత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ..

# జూకల్ గ్రామంలో దేవాలయాలను పర్యవేక్షించిన విహెచ్పి జాతీయ నాయకులు శశిధర్





**శంషాబాద్ నవభూమి ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా జూకల్ గ్రామంలో ఇటీవలే గత రెండు రోజుల క్రితం జరిగిన చౌడమ్మ సోమన్న ఆలయాల దౌర్జన్యం పై స్పందించిన విహెచ్పి జాతీయ నాయకులు శశిధర్ సోమవారం నాడు జరిగిన సంఘటన వద్దకు చేరుకొని దేవాలయాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాదులు కావాలని హిందూ దేవాలయాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని కేవలం హిందూ దేవాలయాలనే ఎందుకు టార్గెట్ చేస్తూ దేవుళ్ళ దేవతల విగ్రహాలను కూల్ చేస్తున్నారని ఎందుకు నిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమే వైఫల్యం అని ఆయన అన్నారు దేశవ్యాప్తంగా 600 పైగా దేవాలయాలపై మతోన్మాదులు దాడులకు పాల్పడ్డారని విహెచ్పి జాతీయ నాయకులు శశిధర్ తెలిపారు అదే కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే మతోన్మాదులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి డబ్బులు కేటాయిస్తుందని అన్నారు ఎందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ఎందుకు పోలీసులకు అధికారాలు పూర్తిగా ఇవ్వడం లేదని ఆయన అన్నారు దాడులకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల వద్ద ఉన్నప్పటికీ వారికి స్వేచ్ఛ ఇవ్వడం లేదని రాష్ట్ర పోలీస్ అధికారులకు స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తే 24 గంటల్లో గుళ్ళపై జరిగిన దాడులకు నిందితులను పట్టుకుంటారని ఆయన అన్నారు రాష్ట్రంలో దేవాలయాలను కాల్పాడుకోవాల్సిన బాధ్యత మన హిందువుల పైనే ఉందని కావున ప్రతి హిందువు ఐకమత్యంగా ఒకటై ప్రతి దేవాలయం వద్ద సీసీ కెమెరాలు ఒక సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేసుకోవాలని మన మందిరాలను మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ఏర్పడిందని ఆయన అన్నారు సంఘటన స్థలంలో ఉన్న సిఐ నరేందర్ తో జరిగిన సంఘటన వివరాలను తెలుసుకున్నారు

# ముస్లింలకు జిల్లాలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదు

**పాల్వంచ నవంబర్ 11 నవభూమి ప్రతినిధి:** జిల్లా లోని కొంత మంది తహసీల్దార్లు బీసీ–ఈ వర్గానికి చెందిన ముస్లింలకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టికి తీసుకెళ్ళారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా- ఉపాధి రంగాల్లో బీసీ–ఈ వర్గానికి చెందిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, బీసీ–ఈ వర్గానికి చెందిన ముస్లింలు ఓబీసీ పరిధిలోకి రానందున్న తెలంగాణ రాష్ట్రంలోని బీసీ–ఈ వర్గానికి చెందిన ముస్లింలను కేంద్ర ప్రభుత్వం ఓసీలుగానే గుర్తిస్తుందని, దీని కారణంగా రాష్ట్రంలోని బీసీ–ఈ వర్గానికి చెందిన ముస్లింలందరూ నియమ, నిబంధనలకు లోబడి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందేందుకు అర్హులవుతారని పేర్కొన్నారు. గతంలో కూడా ఈ సమస్య తలెత్తినప్పుడు, ఆనాటి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తో పలుమార్లు చర్చలు జరపగా స్పందించిన నాటి కలెక్టర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను పరిశీలించి బీసీ–ఈ ముస్లింలు ఈడబ్ల్యూఎస్ కి అర్హులని జిల్లాలోని తహశీల్దార్లు అందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం జిల్లాలోని కొంతమంది తహశీల్దార్లకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీ పట్ల సరైన అవగాహన లేని కారణంగా అర్హులైన ముస్లింలు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందలేక కేంద్ర ప్రభుత్వ పరిధిలోని విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశాలకు దూరమవుతున్నారన్నారు.

# ప్రియుడు మాట్లాడటం లేదని.. కశ్మీర్ యువతి ఆత్మహత్య



**బంజారాహిల్స్–నవభూమి:** ప్రియుడు సరిగా మాట్లాడటం లేదని మనస్తాపానికి గురైన కశ్మీరి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. జమ్ము- కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా మాలపొర గ్రామానికి చెందిన ఇరామ్ నబీ దార్ (23) బ్యాంక్ ఆఫ్ అమెరికాలో శ్యాంపిల్ ఎగ్జిక్యూషన్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నది. విధి నిర్వహణలో భాగంగా ఈ ఏడాది జనవరిలో హైదరాబాద్‌కు బదిలీపై వచ్చింది. అప్పటి నుంచి టోలిచౌకీలోని ఎండీ లేన్స్‌లో సమీప బంధువు అబ్దుల్ మోగ్ని ఉంటున్న అపార్టుమెంట్‌లో ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా జమ్ము- కశ్మీర్‌కు చెందిన ఓ యువకుడితో ఆమె ప్రేమలో ఉంది. ప్రతిరోజు డ్యూటీ ముగిసిన తర్వాత ప్రియుడితో మాట్లాడుతున్నది. అయితే, కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య అభిప్రాయబేదాలు తలెత్తాయి. %రెండు రోజుల కిందట ఫోన్ చేయగా.. ప్రియుడు సరిగా మాట్లాడకపోవడంతో తన గదిలో బెడ్‌షీట్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, ఆన్‌లైన్ లాగిన్ కావాల్సిన ఇరామ్ నబీ దార్ మధ్యాహ్నం దాటినా లాగిన్ కాకపోవడంతో బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఆమెతో పాటు పనిచేస్తున్న అక్షయ్ (మేనేజర్) పలుమార్లు కాల్ చేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో ఆమె బంధువుల లిస్టులో ఉన్న రూమ్‌మెట్ అబ్దుల్ మోగ్నికి సమాచారమిచ్చాడు. దీంతో అతడు ఇంటికి వెళ్లి చూడగా, గదిలో ఉరేసుకొని ఇరామ్ నబీ దార్ కనిపించింది. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులకు సమాచారమిచ్చి, 108 అంబులెన్స్‌ను పిలిపించారు. పరీక్షించిన 108 సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. మృతురాలి కాల్ డాటా, చాటింగ్, డైరీలను పరిశీలించిన పోలీసులు.. ఆమె ఆత్మహత్యకు కారణం.. ప్రియుడు సరిగా మాట్లాడకపోవడమేనని గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దేవాలయాల్లో చోరీలు ముగ్గురి అరెస్ట్

## రూ.40 వేల నగదు, 3 సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం

**ఎల్బీనగర్–నవభూమి:** దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన ఉమేశ్ (23) క్యాటరింగ్ పనులు చేస్తున్నాడు. అదే రాష్ట్రానికి చెందిన కార్తీక్ (20) సెంట్రింగ్ పనులు, నితిన్‌కుమార్ అలియాస్ మిట్టు (20) షాప్ కీపర్‌గా పనిచేస్తున్నారు. ఉమేశ్, కార్తీక్, నితిన్‌కుమార్ స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి తమ కోరికలను తీర్చుకునేందుకు దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. ఈ ముగ్గురు కలిసి దొంగతనాలు చేసేందుకు బైక్‌పై నగరానికి వచ్చి.. రెండు రోజుల పాటు లాడ్జిల్లో మకాం వేస్తారు. లాడ్జికి సమీపంలో ఉండే దేవాలయాల వివరాలను గూగుల్‌లో సెర్చ్ చేసి రెక్కీ నిర్వహిస్తారు. ఎంపిక చేసుకున్న దేవాలయం మూసిన అనంతరం అర్ధరాత్రి సమయంలో బైక్‌పై ఆలయం వద్దకు వెళ్లి.. లోనికి చొరబడుతారు. హుండీలను పగులగొట్టి నగదును అపహరిస్తారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు

**బడంగ్‌పేట–నవభూమి:** గంజాయి ముఠా గుట్ట రట్టు చేసినట్లు మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి తెలిపారు. సోమవారం పహాడీషరీఫ్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. బడంగ్‌పేట పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద బాలాపూర్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా.. రెండు కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలలో నిందితులు గంజాయి తరలిస్తున్నట్టు సమాచారం వచ్చిందన్నారు. నిందితులు వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్టు గుర్తించారు. బాలాపూర్ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.


# ప్రజావాణిలో ఇచ్చి సమస్యలను అధికారుల నిర్లక్ష్య ఏండ్లు గడుస్తున్నా పరిష్కారానికి నో..

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 11:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రాంతం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం లో వినతిపత్రం ఇచ్చి ఒకటి రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న వికలాంగుల వృద్ధాప్య వితంతు పెన్షన్ల గురించి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి గారు తో మాట్లాడితే దురుసుగా గత రెండు సంవత్సరాల నుండి ఏ పెన్షన్ మంజూరు కాలేదని పెన్షన్ల సమస్య ఏదైనా ఉంటే కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లాలని గతంలో రోడ్ల కబ్జాల మీద ఇచ్చినటువంటి దరఖాస్తుల గురించి మాట్లాడితే ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తు తీసుకొని వచ్చి మాట్లాడండి అని సమాధానం చెబుతూ ఇక ఇక్కడి నుండి వెళ్లాలని సిబ్బందితో వీళ్ళని బయటికి పంపించండి అని చెప్పడం జరిగిందని గతంలో పనిచేసిన అధికారులు ఏదైనా సమస్య మీద వెళితే కచ్చితంగా సమాధానం చెప్పి సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేసే వాళ్ళని ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు గట్టిగా మాట్లాడితే పోలీసు వాళ్ళను పిలుస్తాం కేసులు పెడతామని చెప్పేసి బెదిరిస్తున్నారని సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలు సమస్యల మీద వెళితే సమాధానం చెప్పేది కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని షాపూర్ నగర్ ప్రాంతంలో ఇంటి టాక్సీల విషయంలో అవకతవకులు జరుగుతున్నాయని 60 గజాలు స్థలం ఒకే స్లాబ్ ఉన్న వాళ్లకు వేళల్లో టాక్స్ నోటీసులు వస్తున్నాయని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం టాక్సీలు చెల్లిస్తున్న ఏరియర్స్ పేరుతోటి నోటీసులు పంపిస్తు కట్టాలని అంటున్నారని, దీని మీద విచారణ చేసి న్యాయం చేయాలని అన్నారు ప్రజావాణిలో ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, కృష్ణ, యాదవ రెడ్డి, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

# క్రీడల అభివృద్ధికి కృషి: తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి–** వికారాబాద్ ప్రాంతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులతో కలిసి కృషి చేస్తాం. క్రీడాకారులు విజయాల తో పాటు, అపజయాల సమయంలోను ఓర్పుతో, క్రీడా స్ఫూర్తితో విజయాల కోసం తపించాలి. గతంలో తాండూర్, షాబాద్ ప్రాంతంలో అబ్దుల్ బాసిద్ లాంటి జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారులతో పోటీలను నిర్వహించాం. విద్యార్థులకు చదువు పాటు క్రీడలు ఎంతో అవసరం. నేటి సమాజంలో క్రీడాకారులకు ఎంతో గౌరవం మర్యాదలు ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రతి క్రీడాకారునికి ప్రోత్సహించే ప్రయత్నం చేస్తాం. క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిష్టించాలి అందుకు ప్రభుత్వం ఎల్లవేళలా సహకరిస్తుంది.

# కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు

- టౌన్ ప్లానింగ్ కనుసైగల్లో అక్రమ సెల్లార్లు,నిర్మాణాలు
- కాప్రాలో టౌన్ ప్లానింగ్ కనుసైగల్లో సెల్లర్లు,అక్రమ నిర్మాణాలు..?
- అనుమతులు లేకున్నా...
- అక్రమ నిర్మాణాలు ఏంచక్కా నిర్మించుకోండి..!
- కాప్రా సర్కిల్‌లో ఇష్టారీతిగా కాసుల దండుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు!?
- కాప్రా సర్కిల్ కందిగూడ చౌరస్తా ఐ టెన్షన్ రోడ్డులో సెల్లార్లు, అక్రమ అదనపు అంతస్తుల నిర్మాణం




**కాప్రా, నవంబర్ 11,(నవభూమి న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలో అందినకాడికి దండుకుంటున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.. ఎ సి పి పనితనానికి నిదర్శం.. దోచుకున్నోడికి దోచుకున్నంత..!? అనే చందంగా మారింది కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు. నీతికి నిదర్శనం. అవినీతికి అధికారి దూరం. పదాలను పుస్తకాల్లోనే ఉంటాయి కానీ వీళ్ళకి మాత్రం అవి వర్తించవు. కాప్రా పరిధిలోని కందిగూడ చౌరస్తా ఐ టెన్షన్ రోడ్డులోనీ సాయిబాబా దేవాలయం సమీపాన కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సెల్లర్ల నిర్మాణాలు, అదనపు అంతస్తుల భవన నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోకుండా వ్యవరిస్తున్న ఈ టౌన్ ప్లానింగ్ అధికారుల విధులకు మంచి ఉదాహరణగా మారుతుంది. గుట్టు చప్పుడుగా కాప్రా కందిగూడ చౌరస్తా ఐ టెన్షన్ రోడ్డులో అక్రమంగా అదనపు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ నిర్మాణాలు ఎంతవరకు సమంజసం..?

ప్రస్తుతం ఏసిపిగా తానే రాజు.. తానే మంత్రి.. లాగా తన విధులను అక్రమ వసూళ్లు,అందినకాడికి దండుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారికి,స్థానిక బడా నాయకులకు వంత పాడుతూ వసూళ్ల రాజాగా రాజ్యమేలుతున్న కాప్రా టౌన్ ప్లానింగ్ ఏసిపి నిర్వహకం అంతా ఇంతా కాదు...?

ఈ అక్రమ నిర్మాణ దారుడికి స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు గట్టిగా వినపడుతున్నాయి. ఇదిలా ఉంటే కాప్రా సర్కిల్ పరిధిలో ఇల్లు కట్టాలంటే టీఎస్ బీ పాస్ అవసరమే లేదు.. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే తగిన చర్య తీసుకోవాలని అందుకు తగ్గట్టు విచారణ మొదలు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే 70 శాతం నిర్మాణాలకు అనుమతులు లేకుండా ఉన్నాయి. అని అంటూ స్థానిక కాప్రా సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమ కాసుల కక్కుర్తి కోసం చట్టాలను సైతం తుంగలో తొక్కేసి అందిన కాడికి దోచుకుంటూ ధనార్జన ధ్యేయంగా తమ విధులను నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి తమ పరిధిలోని జరుగుతున్న అక్రమ సెల్లార్ల నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణదారులకు బుద్ధి వచ్చేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

- సందర్భంగా తెలంగాణ భవన్ లో పేద ముస్లిం విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కేటీఆర్
- బీఆర్ఎస్ హయాంలో హిందూ-ముస్లింలు సఖ్యతగా మెలిగారు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి–** మౌలానా అబుల్ కలాం ఆజాద్, దేశ తొలి విద్యాశాఖ మంత్రి జయంతి ఉత్సవాలను తెలంగాణలో భవన్ లో నిర్వహించటం సంతోషంగా ఉంది. 2014 లో తెలంగాణ ఏర్పడినప్పుడు హిందూ, ముస్లింల మధ్య గొడవలు జరగుతాయని అనుమానాలు వ్యాప్తి చేశారు. కానీ కేసీఆర్ పదేళ్ల హయంలో గంగా–జమున తహజీబ్ ను పాటించటంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచేలా చేశారు. కేసీఆర్ మనిషిని, మనిషిగా మానవత్వంతో చూశారు. కానీ మత పరంగా, ఓట్ల పరంగా చూడలేదు. అన్ని మతాల వారికి మేలు చేసే విధంగా బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్ మస్ కానుకలు ఇచ్చారు. అందరినీ కలుపుకొని పోతామని చాలా మంది చెబుతారు. కానీ కేసీఆర్ చేసి చూపించారు. మన పిల్లలకు ఎంత మంచి విద్యను అందిస్తే రాష్ట్రం భవిష్యత్ అంత బాగుంటుందని కేసీఆర్ గారు నమ్మారు. 200 లకు పైగా రెసిడెన్షియల్ స్కూళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారు. దాదాపు లక్షా 40 వేల మంది విద్యార్థులపై ఏటా రూ. లక్షా 20 వేల ఖర్చు చేశారు. మైనార్టీలకు మంచి విద్యాను అందించేందుకు కేసీఆర్ ఎంతో చిత్తశుద్ధితో పనిచేశారు. మైనార్టీ గురుకుల స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులు దేశంలోని అత్యంత ప్రతిష్మాత్మక విద్యాసంస్థల్లో చదువుతూ రాష్ట్రం గర్వపడేలా చేస్తున్నారు. అది ఎంతో సంతోషానిస్తోంది. మౌలానా అబుల్ కలాం గారి పేరుతో 2, 751 మంది మైనార్టీ విద్యార్థులకు రూ. 20 లక్షలు రూపాయలు ఇవ్వటం జరిగింది. దాదాపు రూ. 438 కోట్లు ఖర్చు చేశారు. నాంపల్లి లో 100 కోట్ల రూపాయల విలువ గల 2 ఎకరాలు భూమి కేటాయించి రూ. 40 కోట్లతో అనిసిల్ గుర్బా ను నిర్మించారు. మక్కా మసీదు మరమత్తుల కోసం రూ. 9 కోట్లు ఖర్చు చేశారు. ఇస్లామిక్ సెంటర్ కోసం రూ. 40 కోట్లతో సెంటర్ ను కోకాపేటలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు. రూ. 10 వేల కోట్ల రూపాయలతో మైనార్టీ సంక్షేమం కోసం దేశంలోనే ఎవరు ఖర్చు చేయని విధంగా కేసీఆర్ చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా షాదీ ముబారక్ పేరుతో పేదింటి ఆడపిల్లల పెళ్లికి రూ. లక్షా ఇచ్చారు. ఇమామ్, మౌలానాలకు రూ. 5 వేలు నెలకు ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే మైనార్టీ కి డిప్యూటీ సీఎం గా చేశారు. హైదరాబాద్ లో డిప్యూటీ మేయర్ పదవిని కూడా ముస్లింలకు ఇచ్చింది. అందరినీ కలుపుకొని వెళ్లే ఉద్దేశంతో అన్ని వర్గాలకు కేసీఆర్ గారు అవకాశం ఇచ్చారు. కానీ వాటిని ఎక్కడ ప్రచారం చేసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ప్రేమ దుకాణం అంటూ మాట్లాడారు. కానీ అన్నీ విద్వేషాలు వ్యాప్తి చేస్తున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు వదిలి వేశారు. మొత్తం అన్ని వర్గాలను పట్టించుకోవటం మానేశారు. ఇప్పుడు ఒక్క మూసీ పేరుతో 16 వేల పేదల ఇళ్లను కూలగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గరీబులు, పేదల కోసం చిత్తశుద్ధితో మంచి చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీ డిక్లరేషన్ పేరుతో వాళ్లు చాలా హామీలు ఇచ్చారు. ఆరు నెలల్లో మైనార్టీ జన గణన అన్నారు. జనాభా కు అనుగుణంగా ఉద్యోగాల్లో, రిజర్వేషన్లలో అవకాశాలు కల్పిస్తామన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ అన్నారు. రూ. 4 వేల కోట్లు ఏటా ఖర్చు చేస్తా అన్నారు. ఏమీ చేస్తారో చూద్దాం. వెయ్యి కోట్లతో మైనార్టీల ఉపాధికి లోన్లు ఇస్తామన్నారు. కానీ రూ. లక్ష కూడా ఇవ్వలేదు. మౌలానా ఆజాద్ పేరుతో తోఫా ఏ తలీమ్ అన్నారు. దాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తారో చూడాలి. పీహెచ్డీ, పీజీ చేసిన వాళ్లకు రూ. 5 లక్షలు అన్నారు. కానీ ఇప్పటి వరకు రూపాయి ఇవ్వలేదు. ఇమామ్ లు, మౌలనాలకు రూ. 12 వేలు ఇస్తామంటూ వాగ్దానం చేశారు. ఇళ్లు లేని వారికి రూ. 5 లక్షలు, అదే విధంగా ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అన్నారు. షాదీ ముబారక్ పేరుతో రూ. లక్షా 5 వేలు, అదే విధంగా తులం బంగారం ఇస్తా అన్నారు. ఇంకా చెప్పుకుంటూ పోతే ఎన్నో వాగ్దానాలు చేసి మీ ఓట్లు వేయించుకొని గద్దెనెక్కారు. మెహబ్బత్ దుకాణం అన్నారు. కానీ ఇప్పుడు విద్వేషాల రాజకీయాలు చేస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో ఒక్క గంట కూడా కర్ఫ్యూ విధించాల్సి పరిస్థితి లేకుండా పరిపాలన చేశారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చి ఈ దసరా, దీపావళి సందర్భంగా ఒక నెల మొత్తం ఇప్పుడు కర్ఫ్యూ విధించారు. అందుకే కేసీఆర్ ఎక్కడ. ఈ చిచోరా సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ ? వరంగల్ కు వెళితే అక్కడ ప్రజలు ఇంకా నాలుగేళ్లు ఈ ప్రభుత్వాన్ని భరించాలా అని బాధపడుతున్నారు. ఈ ప్రభుత్వం వద్దు అని వాళ్లను పడగొట్టేందుకు ఇంకే మార్గం లేదా అన్నారు. కానీ ఒక్కసారి ఓటు వేస్తే ఐదేళ్లు వాళ్లను భరించాల్సిందే. దాదాపు 60 ఏళ్లు అవకాశం ఇచ్చినప్పటికీ వాళ్లు ఏ విధంగా పనిచేస్తున్నారో మనం చూడొచ్చు. అందరీ సంక్షేమం కోసం పనిచేసిన కేసీఆర్ గారికి తప్పకుండా మీరు మళ్లీ అవకాశం ఇస్తారని నమ్మకం ఉంది.

# జర్నలిస్టులపై దాడి కేసులో ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చెయ్యాలి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్, నవంబర్ 11:(నవ భూమి ప్రతినిధి)** మల్లారెడ్డి ఆసుపత్రిలో శనివారం నాడు మీడియా జర్నలిస్టుల పై మల్లారెడ్డి ఆసుపత్రి సిబ్బంది మరియు బౌన్సర్లు దాడి చెయ్యడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా కండిస్తుందని అలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కేవలం అరెస్టులు సరిపోవని కావున అరెస్టు చేసి జైలుకు పంపాలని నేడు మీడియా మిత్రులతో పాటు పెటబషీరాబాద్ డీసీపీ ని కలిసి సిపిఐ అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. ఆసుపత్రిలు, కళాశాలలు, పాఠశాలు రక్షణ పేరిట రోగులు, తల్లితండ్రులు భయపడేలా వాటి ఆవరణలో బౌన్సర్లను పెట్టి భయబ్రాంతులకు గురిచేస్తున్నారని,ఏదైనా జరిగితే స్థానిక పోలీసు వారికి చెప్పాల్సింది పోయి వారే చట్టాన్ని చేతిలోకి తీసుకొని భౌతిక దాడులకు దిగుతున్నారని కాబట్టి ఇలాంటి వారిని,వారి యాజమాన్యాలను కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే తప్ప నేరస్తులు బయపడేలా లేరని,రెండు ముడు రోజులు పోలీస్ స్టేషన్ లో ఉండటం వల్ల ఎలాంటి భయం ఉండట్లేదని కావున వెంటనే అరెస్టు చెయ్యాలని అన్నారు. స్వయంగా డాక్టర్లే వారి నిర్లక్ష్యం వల్ల మహిళా మరణించిందని ఒప్పుకున్నప్పుడు ఇంకా ఆ యాజమాన్యం,ఆసుపత్రి పై చర్యలు తీసుకోకపోవడం మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం దారుణమని వెంటనే ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాల్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవానికి రావుల శేషగిరికి ఆహ్వానం





**కుత్బుల్లాపూర్ నవంబర్ 11:(నవభూమి ప్రతినిధి)** బతుకమ్మ బండలొ శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న బతుకమ్మ బండ పెద్దలు వెంకటేష్ పంతులు.లెనిన్ నగర్ లో పాదయాత్ర చేసి కరెంటు సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు.

## అనారోగ్యంతో బాధపడుతున్న దుద్దుకూరి కృష్ణయ్య ని పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే

**బూర్గంపాడు నవంబర్ 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు జక్కం బలరాం బజారుకు చెందిన దుద్దుకూరి కృష్ణయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం వారి స్వగృహానికి వెళ్లి కృష్ణయ్య ని పరామర్శించారు.

# డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్
- రాష్ట్రంలో మాలల సంఖ్య 30 లక్షల మంది వరకు ఉన్నారు
- హైదరాబాద్ సభతో మాలలు సత్తా చాటాలి



**కూకట్‌పల్లి, నవంబర్ 11, నవభూమి ప్రతినిధి:** డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో మాలల సంఖ్య 30 లక్షల మంది వరకు ఉన్నారని, రాష్ట్ర జనాభాలో రెండో స్థానంలో నిలుస్తారని అన్నారు. అయినప్పటికీ మాలలను తక్కువచేసి చూపుతూ అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారనీ విమర్శించారు. మాలల ఐక్యతతో రాజకీయ పార్టీలకు తడాఖా చూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మాలలకు సమర్ధవంతమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయని..అది చూసి ఈర్ష్య పడే వారి సంఖ్య పెరిగిందన్నారు. డిసెంబర్ 1న హైదరాబాద్ మాలల సింహ గర్జన సభతో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# గుంతలు లేని రోడ్ల కోసం వ్యూహాత్మక ప్రణాళిక

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి–** గత ప్రభుత్వం పదేండ్లు రోడ్లను నిర్లక్ష్యం చేసింది. రాష్ట్ర రహదారులను నిర్మించలేదు, జాతీయ రహదారుల మంజూరీకి ప్రయత్నించలేదు గాలికి దీపంపెట్టి దేవుడా అని మొక్కినట్టు కేసిఆర్ రూలింగ్ రహదారుల మరమ్మత్తుల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ అందిపుచ్చుకోవడానికి అధికారులకు పూర్తి స్వేఛ్చను ఇచ్చా రానున్న రోజుల్లో 9 వేల కిలో మీటర్ల మేర రహదారులపై గుంతలు పూడుస్తాం. రాష్ట్రంలో రోడ్లపై గుంతలను పూడ్చేందుకు అధునాతన పద్ధతులు, మెషినరీని ఉపయోగించి వేగంగా గుంతలను పూడ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ రోజు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూర్ గ్రామం వద్ద రహదారులపై గుంతలను పూడ్చేందుకు సిద్ధం చేసిన “ఎయిర్ ప్రెషర్ జెట్ ప్యాచర్”లి “పాట్ హోల్ అండ్ రోడ్ మెయింటెనెన్స్ మిషనరీ” పనితీరును ఆర్ బీ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి దాసరి హరిచందనతో కలిసి మంత్రి.. మిషన్ల పనితీరును పరిశీలించారు. స్వయంగా “ఎయిర్ ప్రెషర్ జెట్ ప్యాచర్” మిషన్ ఎక్కిన మంత్రి.. మెషినరీ పనితీరు గురించి టెక్నిషియన్లతో చర్చించారు. 6 ఎం ఎం 25 ఎం ఎం స్టోన్ మెటీరియల్ డస్ట్ తో కూడిన మిశ్రమం ఏ విధంగా రోడ్లపై గుంతలను పూడుస్తుందో పరిశీలించారు. రోజుకు 10–20 కిలోమీటర్ల మేర గుంతలను పూడ్చే సామర్ధ్యం కలిగిన రెండు మిషన్లను ఆయన స్వయంగా పరిశీలించి మిషనరీ సామర్థ్యం గురించి, వాటి పనితీరుగురించి టెక్నిషీయన్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, స్వయంగా మీడియాకు రోడ్లపై గుంతలను మరమ్మతలను చేసే విధానాన్ని చూపించారు. రోడ్లపై గుంతలను సంప్రదాయ పద్ధతుల్లో నింపడం వల్ల నెలల సమయం పడుతుందని ఈ లోపు రహదారులపై మరోచోట గుంతలు పడుతున్నాయని.. మెకనైజ్డ్ రోడ్ రిపేరింగ్ విధానంలో గుంతలను పూడిస్తే.. తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను అందించవచ్చని ఆయన తెలిపారు. అంతేకాదు,




90% కార్భన్ ఎమిషన్స్ ను తగ్గించగలిగే ఎకోఫ్రెండ్లీ పద్ధతుల వల్ల పర్యావరణానికి హాని తక్కువగా ఉండటంతో పాటు.. రద్దీగా ఉండే రహదారులపై పనులు వేగంగా చేయడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని.. ఖచ్చితత్వంతో ప్యాచ్ వేయగలిగే మెకనైజ్డ్ సిస్టం వల్ల ప్యాచ్ వేసినట్టు కనిపించకుండా సహజంగా రోడ్డు వేసినట్టే ఉంటుందని.. దాని వల్ల వాహనాలు కుదుపులకు గురికాకుండా పూర్తిగా రోడ్డంత ఒకేసారి వేసినట్టు ఉంటుందని ఆయన తెలిపారు. వీటితో పాటు.. తక్కువ ఖర్చుతో ఎక్కువ రోడ్లను తక్కువ సమయంలో రిపేర్లు చేయడం వల్ల ప్రభుత్వానికి ఆర్ధిక భారం తగ్గడంతోపాటు.. ప్రజలకు గుంతలు లేని రోడ్లు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఇప్పటికి ప్రభుత్వానికి గుదిబండగా మారిందని రాష్ట్రంలో ఏ ఊరికి పోయిన రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. 7 లక్షల కోట్ల అప్పులు చేసి దోచుకొని తెలంగాణ ప్రజలపై భారం మోపిన కేసిఆర్.. కనీసం రోడ్లపై గుంతలుకూడా పూడ్చలేదని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలు అందించడంలో రోడ్లు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పిన మంత్రి అందుకు అనుగుణంగా వ్యూహాత్మక ప్రణాళికలను అమలు చేస్తున్నామని.. రాబోయే రోజుల్లో ఎక్కడా గుంతలనేవి లేకుండా చేస్తామని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఛీఫ్ విప్ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు ఆర్ %ట% బీ ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం

- అన్నదానం ప్రారంభ కార్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, నవభూమి, నవంబర్ 11 :** ఎంతో దీక్షతో, నిష్టతో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమని ఎంతో నిష్టతో, అన్ని దీక్షలు కంటే అయ్యప్ప దీక్ష చాలా కఠినమని డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. సోమవారం కామేపల్లి లో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు మంద్రు పుల్లయ్య గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన నిత్య అన్నదాన కార్యక్రమ%శీ% లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మల్లి బాబు యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దైవ సంకల్పం లేనిది మానవుడు వల్ల ఏమి జరగదని, ఎవరి ద్వారానో ఏదో ఒక రూపంలో పుణ్య



కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకులైన 32వ పడి గురుస్వామి మంద్రు పుల్లయ్య స్వామి ని మల్లి బాబు యాదవ్ తో పాటు అయ్యప్ప స్వాములు ఘనంగా సత్కరించారు. మకర జ్యోతి స్వరూపమైన అయ్యప్ప ఆశీస్సులుతో గ్రామాలు పాడిపంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుద్ర బ్రహ్మం,రమేష్, మంద్రు మురళి, జర్పల రామారావు, హనుమంతు, బిక్షం,శీలం పుల్లయ్య,కొర్ర రాములు, అజ్మీర అర్జున్, చిన్న అభిరాం, నాగరాజు, చరణ్ తదితర అయ్యప్ప స్వాములు భారీ గా పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాలలోని ఉపకులాల వర్గీకరణపై వినతుల స్వీకరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** కమీషన్ ఆఫ్ ఇంక్వైరీ కార్యాలయం, (షెడ్యూల్ కులాలలోని ఉపకులాల వర్గీకరణ) బి.బ్లాక్, మొదటి అంతస్తు, బూర్గుల రామకృష్ణారావు భవన్ హైదరాబాద్ షెడ్యూల్ కులాల (పి.ఓ.ఏ) అభివృద్ధి శాఖ, తేదీ 11.విడుదల చేసిన జీ.వో. ఎం.ఎస్.నెంబరు 8, ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని, షెడ్యూల్ కులాలలోని ఉపకులాల వర్గీకరణ అభ్యసనకై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ ఆక్ట్ 1952 ద్వారా నియమించడం జరిగింది. డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ హైదరాబాదులోని జి.హెచ్.ఎం.సి కార్యాలయం దగ్గర ఉన్న బూర్గుల రామకృష్ణారావు భవన్ నందలి మొదటి అంతస్తులోని బి బ్లాక్ నందు కమిషన్ కార్యాలయమును ప్రారంభించినారు. తమ అభ్యసనలో భాగంగా ఉపకులాల వర్గీకరణకు సంబంధించినటువంటి వినతులను, అభిప్రాయాలను అభ్యర్థనలను షెడ్యూలు కులాలకు చెందినటువంటి సంఘాలు వ్యక్తుల నుంచి స్వీకరించేందుకు కమిషన్ నిర్ణయించింది. కావున సంబంధిత వ్యక్తులు మరియు సంఘాల వారు కమిషన్ కార్యాలయం నందు కార్యాలయ పనివేళల్లో అనగా ఉదయం 10:30 నుంచి సాయంకాలం 5 గంటల వరకు కార్యాలయమునకు వచ్చి తత్సంబంధిత/ నియమిత ఉద్యోగి సయ్యద్ అబ్దుల్ రఫే (జూనియర్ అసిస్టెంట్) కు అట్టి పత్రాలను అందజేయవచ్చును. తమ వినతులను, అభ్యర్థనలను మెయిల్ ద్వారా పంపించదలచినవారు కమిషన్ యొక్క మెయిల్ ఐడి ఉపయోగించుకొనవచ్చును.

## జగద్గిరిగుట్టలో జరిగిన సదరు ఉత్సవంలో ప్రజాప్రతినిధుల, యాదవ్ సంఘం నాయకులు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 11:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట బస్ స్టాప్ దగ్గర బిజెపి సీనియర్ నాయకులు జెకె శేఖర్ యాదవ్ గండి రాజు ల ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన దున్నపోతుల సయ్యాట కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేర్లింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్న, మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ అన్న యాదవ కుల బంధువులతో కలిసి పాల్గొనడం జరిగింది....















## శ్రీవారి ఆలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు



**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 12 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీయుత దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు,దీపోత్సవము ఘనంగానిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలోభాగంగా ప్రతి సోమవారం సామూహిక శ్రీ సత్యనారా యణ స్వామి వ్రతములు నిర్వహిస్తున్నారు.నేడు మంగళవారం ఆలయంలో సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతములు నిర్వహించటం జరిగినది. ఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము నందు గ్రామం లోని భక్తులతో పాటు, దేవాలయము చుట్టు పక్కల గ్రామముల నుండి 37 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతములు కార్తీక మాసంలోని నాలుగు సోమవారములు, రెండు ఏకాదశులు మరియు పౌర్ణమి రోజు నిర్వహించ బడతాయని ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈనెల 15వ తేదీకార్తీక పౌర్ణమిని పురస్కరించు కొని దేవాలయములోని శ్రీవారి కోనేరు వద్ద కార్తీక దీపోత్సవం మరియు గంగాహారతి విశేషముగా నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, అర్చుకులు ఎం వెంకటరమణ, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకు నోడల్ అధికారులు

**హైదరాబాద్-నవభూమి:** నగరంలో జరుగుతోన్న సమగ్ర ఇంటింటి సర్వేను మరింత సమర్థంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్‌లోని మొత్తం 30 సర్కిళ్ల ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతోంది.

మూడు సర్కిళ్లకు ఓ ఉన్నతాధికారి చొప్పున పది మందిని నియమిస్తూ జీహెచ్ఎంసీ సోమవారం ఉత్తర్వు జారీ చేసింది. సర్వే పురోగతి, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను సాఫీగా పూర్తిచేయడం ముఖ్యోద్దేశమని జీహెచ్ఎంసీ తెలిపింది. అదనపు కమిషనర్లు(ఏసీ), ఎస్టేట్ అధికారి(ఈఓ), ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్(ఈఓఏ), చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్(సీఈఏ) స్థాయి అధికారులు అందులో ఉన్నారు.

**నోడల్ అధికారులు, కేటాయించిన సర్కిళ్లు..**

ఎస్.సరోజ, ఏసీ కాప్రా, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్
ఎస్.పంకజ, ఏసీ హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్
సామ్రాట్ అశోక్, ఏసీ సంతోష్ నగర్, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా
శ్రీనివాస్ రెడ్డి, ఈఓ మలక్‌పేట, చార్మినార్, రాజేంద్రనగర్
శరత్ చంద్ర, ఈఓఏ మెహిదీపట్నం, కార్వాన్, జూబ్లీహిల్స్
సత్యనారాయణ, ఏసీ గోషామహల్, ముషీరాబాద్, అంబర్‌పేట
వెంకట్‌రెడ్డి సీఈఓ యూసుఫ్‌గూడ, శేరిలింగంపల్లి, చందానగర్
వేణుగోపాల్ రెడ్డి, ఏసీ పటాన్‌చెరు, మూసాపేట, కూకట్‌పల్లి
రఘుప్రసాద్, ఏసీ కుత్బుల్లాపూర్, గాజులరామారం
ఎన్.యాదగిరిరావు, ఏసీ అల్వాల్, బేగంపేట, కింద్రాబాద్ కంటోన్మెంట్, ఉప్పల్

## వికారాబాద్ ఫార్మాసిటీ ఘటనపై హరీష్ ఫైర్

**హైదరాబాద్-నవభూమి:** గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నారు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు.

## దాతల వితరణతో ఉచిత అన్నప్రసాద వితరణ



**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 12 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవసమితి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా దాతలు తుళ్లూరు రవికుమార్- లక్ష్మీ సౌజన్య,వేముల రమేష్-నాగేశ్వరమ్మ, శశిధర్-నవ్య దంపతుల వితరణతో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం ప్రతి రోజు దాతల వితరణతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ప్రతి రోజూ వారి పేరు మీద ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. అన్నదానం చేయటం వల్ల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దాతల కుటుంబాలపైవుంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కొడాలి విజయలక్ష్మి దేవి,బొబ్బా కృష్ణ ప్రసాద్, ఎల్వి నారాయణ రెడ్డి, వీరమాచనేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణు మూర్తి,తుళ్లూరి పద్మ, వేములవంశీ,మనోహరి, శ్రీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ పై దాడికి నిరసనగాతాసిల్దార్ ఆధ్వర్యంలో నిరసన



**పుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 12:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్సే పై సోమవారం జరిగిన దాడికి నిరసనగా ఎర్రుపాలెం మండలం తాసిల్దార్ మన్నే ఉషాశారద ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కలెక్టర్ ప్రతీక్ జైన్సే రెవెన్యూ సిబ్బందితో కలిసి లగచర్ల గ్రామానికి ఫార్మా విలేజి భూసేకరణ పై చర్చించేందుకువెళ్లారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన గ్రామసభ పై రైతులు,గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ గ్రామసభను గ్రామంలోనే జరపాలనిపట్టుపట్టడంతో కలెక్టర్ రెవెన్యూ సిబ్బంది తో కలిసి గ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి చేరుకున్న కలెక్టర్,రెవెన్యూ సిబ్బందిపై రైతులు, గ్రామస్తులు దాడిచేసి వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. ఈ దాడికి నిరసనగా ఎర్రుపాలెం మండల తాసిల్దార్ మన్నే ఉషా శారద ఆధ్వర్యంలో ఆర్ఐ లు ఎస్ రవికుమార్, రాజశేఖర్,యు డి సి అభిరామ్,సర్వేయర్ రాజశేఖర్,కార్యాలయ సిబ్బంది నరేష్,షఫీ, జానీ,బాబా,వరలక్ష్మి తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

## ప్రజావాణిలో ఇచ్చి సమస్యలను అధికారుల నిర్లక్ష్య ఏండ్లు గడుస్తున్నా పరిష్కారానికి నో..

**కుత్బుల్లాపూర్ నవంబర్ 11:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రాంతం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం లో వినతిపత్రం ఇచ్చి ఒకటి రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న వికలాంగుల వృద్ధాప్య వితంతు పెన్షన్ల గురించి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి గారు తో మాట్లాడితే దురుసుగా గత రెండు సంవత్సరాల నుండి ఏ పెన్షన్ మంజూరు కాలేదని పెన్షన్ల సమస్య ఏదైనా ఉంటే కలెక్టర్ ...